నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

గురువారం 2 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 2, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12



నిర్మల్‌లో బహిరంగ సభ వద్ద ఏర్పాటు చేసిన కుర్చీలు

మధ్య పేజీలో

- తరలిరానున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, జనం
- గులాబీ మయమైన సభా ప్రాంగణ పరిసరాలు
- భారీగా స్వాగత తోరణాలు, కటౌట్లు, ఫ్లెక్సీల ఏర్పాటు
- ఉమ్మడి జిల్లాలో తొలి సభ కావడంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మంత్రి అల్లోల

# ప్రగతి గడ్డకు ప్రజా సేవకుడు

## నేడు నిర్మల్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**నిరంతర శ్రామికుడు,** ప్రజా సేవకుడు, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(గురువారం) నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని కొత్త కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు 'ప్రజా ఆశీర్వాద సభ'లో పాల్గొననున్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి మద్దతుగా ప్రచార సభలో ప్రసంగించనున్నారు. ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే తొలి సభ కావడంతో మంత్రి అల్లోల ప్రతిష్టాత్మకంగా తీసుకొని జన సమీకరణ చేస్తున్నారు. అన్నీతానై పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసు యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేశారు. కాగా.. సీఎం పర్యటన నేపథ్యంలో సభా ప్రాంగణం గులాబీ మయమైంది. స్వాగత తోరణాలు, కటౌట్లు, ఫ్లెక్సీలు భారీగా ఏర్పాటు చేశారు.

*- మంచిర్యాల, నవంబర్ 1(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



- మళ్లీ దూకేశాడయ్యో..

# వివేక్.. ఊసరవెల్లి..

## ఆరు సార్లు పార్టీలు మార్చిన అరుదైన రికార్డు 'గడ్డం' సొంతం

- పూటకో పార్టీ మార్చడం, రాజకీయ వ్యాపారం చేయడంలో దిట్ట
- ఆరు గ్యారంటీలు అసాధ్యమని వ్యాఖ్యానించిన వ్యక్తి మళ్లీ అదే పార్టీలోకి..
- హస్తం పార్టీని భ్రష్టు పట్టించడానికే వస్తున్నాడంటూ సోషల్ మీడియాలో వైరల్
- మరోసారి బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వివేక్ వెంకటస్వామి

I లో



బెల్లంపల్లిలో వివేక్ వెంకటస్వామి 'బీజేపీ ద్రోహి.. వెన్నుపోటుదారుడు అని ఫ్లెక్సీతో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

**వివేక్ వెంకటస్వామి..** ఈ పేరు వింటేనే పొలిటికల్ టూరిస్టా, రాజకీయ పబ్బం గడుపుకోవడానికి, వ్యాపారాలు కాపాడుకోడానికి పూటకో పార్టీ మార్చే వ్యక్తిగా గుర్తుకొస్తారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీలోకి వెళ్లడం, ప్రజా ప్రయోజనాల కంటే స్వప్రయోజనాలు చూసుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఈ పదకొండేళ్లలో ఆరు సార్లు పార్టీలు మార్చిన అరుదైన ఘనత ఆయన సొంతం. వేల కోట్ల రూపాయల ఆస్తులను కాపాడుకోవడానికి, దిగజారుడు రాజకీయాలు చేయడం ఆయన నైజం. ఎంపీగా చేసినా పట్టుమని పది అభివృద్ధి పనులు కూడా చేయలేదంటే ఆయన రాజకీయాలను ఎంతలా వాడుకుంటారో అర్థం చేసుకోవచ్చు. మొన్నటి వరకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు ఎలా సాధ్యమని ప్రశ్నించిన వ్యక్తి అదే పార్టీలో చేరడం నవ్వుల పాలు చేస్తోంది. హస్తం పార్టీని వివేక్ దూషించిన వీడియోలు, ఏ సంవత్సరంలో ఏ పార్టీ మారారనే క్లిప్పింగ్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పరువు పోయిందంటూ ఆయన వర్గీయులు, సన్నిహితులు వ్యాఖ్యానించడం కొసమెరుపు.

*- మంచిర్యాల, నవంబర్ 1(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



I లో

# నిరసన గళం

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న టికెట్ల పంచాయితీ



సాజిద్‌ఖాన్



చారులత రాథోడ్

- మూడు చోట్ల రెబల్స్‌గా బరిలో నిలిచే అవకాశాలు
- పారాచ్యూట్లను ఓడిస్తామంటున్న నాయకులు